## నివాళులర్పించిన రేగా కాంతారావు



శ్రీధర్ రెడ్డి మృతదేహం వద్ద నివాళి అర్పిస్తున్న రేగా కాంతారావు

అశ్వాపురం, అక్టోబర్ 28: మండలంలోని మొండికుంట గ్రామానికి చెందిన కందిమళ్ల శ్రీధర్‌రెడ్డి, ఎడ్ల సంతోష్‌రెడ్డి శుక్రవారం రాత్రి రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. మృతదేహాలను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రేగా కాంతారావు సందర్శించి నివాళులర్పించారు. వారి కుటుంబీకులను ఓదార్చారు.

## కుమ్రం భీం వర్ధంతి



కుమ్రం భీం విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు

గుండాల, అక్టోబర్ 28: ఆదివాసీ పోరాట యోధుడు కుమ్రం భీం 83వ వర్ధంతిని గుండాలలో శనివారం తుడుందెబ్బ నిర్వహించింది. కుమ్రం భీం విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. తుడుందెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుంపిడి వెంకటేశ్వర్లు, ఎంపీపీ ముక్తి సత్యం, నాయకులు కొడెం వెంకటేశ్వర్లు, వజ్జ యర్రయ్య, పూనెం శ్రీను, గోవింద నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఆదివారం ఇల్లెందు-మేడారం బస్సు

గుండాల, అక్టోబర్ 28: ఇల్లెందు డిపో నుంచి ప్రతి ఆదివారం గుండాల మీదుగా మేడారం వరకు బస్సు నడపనున్నట్లు ఇల్లెందు డిపో ఎస్టీఐ రాణి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆమె వెల్లడించిన వివరాలు.. ఈ సర్వీస్ ప్రతి ఆదివారం ఉదయం 5:30 గంటలకు ఇల్లెందు డిపోలో బయల్దేరి కాచనపల్లి, గుండాల, పస్రా మీదుగా 9:30 గంటలకు మేడారం చేరుకుంటుంది. అదే రోజు సాయంత్రం 4:00 గంటలకు తిరుగు ప్రయాణమై, ఇల్లెందుకు రాత్రి 8:00 గంటలకు చేరుకుంటుంది. పెద్దలకు ఇల్లెందు నుంచి రూ.160, పిల్లలకు రూ.90 చార్జీ ఉంటుంది.

## బీఆర్ఎస్ ఎన్నికల ఇన్‌చార్జ్‌గా కోనేరు చిన్ని



సారపాక, అక్టోబర్ 28: పినపాక నియోజకవర్గ బీఆర్ఎస్ ఎన్నికల ఇన్‌చార్జ్‌గా కొత్తగూడేనికి చెందిన కోనేరు చిన్నిని పార్టీ అధిష్టానం శనివారం నియమించింది. ఆయన పార్టీలో ఇటీవల చేరారు.

## 'కాంట్రాక్ట్ కార్మికులకు సీఎంపీఎఫ్ ఇవ్వాలి'



మాట్లాడుతున్న డైరెక్టర్ (పా) బలరాం

కొత్తగూడెం సింగరేణి, అక్టోబర్ 28: సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులందరికీ తప్పనిసరిగా సీఎంపీఎఫ్ వర్తింపజేయాలని యాజమాన్యాన్ని డైరెక్టర్ (పా) బలరాం కోరారు. సింగరేణి ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై సీఎంపీఎఫ్ అధికారులతో సింగరేణి ప్రధాన కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో శనివారం ద్వైపాక్షిక సమావేశం, పెన్షన్ అదాలత్‌ను యాజమాన్యం నిర్వహించింది. డైరెక్టర్(పా) బలరాం మాట్లాడుతూ... కాంట్రాక్ట్ కార్మికులకు సంబంధించి 1.10.2017 నుంచి పెరిగిన పీఎఫ్, పెన్షన్ బకాయిల డిపాజిట్, ప్రత్యేక డిజిటల్ కమ్యూనికేషన్ ఏర్పాటు తదితరాంశాలపై సమావేశం చర్చించింది. జీఎం (పర్సనల్) కె.బసవయ్య, సీఎంపీఎఫ్ అసిస్టెంట్ కమిషనర్ కనకమ్మ, జీఎం (ఫైనాన్స్) సుబ్బారావు, జీఎం (సివిల్) సూర్యనారాయణ, ఏజీఎం (పర్సనల్) కె.శ్రీనివాసరావు, డీజీఎం (పర్సనల్) వైవీఎల్ వరప్రసాద్, డీజీఎం (ఎన్‌ఏసీ) వెంకటేశ్వరరావు, పర్సనల్ మేనేజర్ ముకుంద సత్యనారాయణ, మేనేజర్ (ఐటీ) వేణుగోపాలరావు, ఫైనాన్స్ మేనేజర్ రాజేశ్వరరావు, డీవైపీఎంలు తిరుపతి, ప్రవీణ్‌కుమార్, సీనియర్ పీవో పీవీ సత్యనారాయణ, సీఎంపీఎఫ్ నుంచి పీఎంకే ప్రసాద్, వెంకటేశ్వర్లు, మధుబాబు, వి.సులోచన తదితరులు పాల్గొన్నారు.



బూర్గంపహాడ్: 1వ వార్డులో ఇంటింటి ప్రచారం చేస్తున్న నాయకులు



సారపాక: రేగాకు మద్దతుని తీర్మానం ప్రతిని చూపుతున్న ఖాసీంసార్ వీధి వాసులు

### ఎమ్మెల్యేగా రేగా కాంతారావును

# ఆదరించండి.. ఆశీర్వదించండి





మణుగూరు టౌన్: ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బూర్గంపహాడ్, అక్టోబర్ 28: ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రేగా కాంతారావును ఆదరించాలని, ఆశీర్వదించాలని, అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరుతూ బీఆర్ఎస్ నాయకులు శనివారం ప్రచారం చేశారు. బూర్గంపహాడ్ 1వ వార్డులో శనివారం ఇంటింటికీ వెళ్లి, పార్టీ మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. డోర్ స్టిక్కర్లను అంటించారు. బిక్కసాని శ్రీనివాసరావు, జలగం జగదీ ష్, గోనెల నాని, తోకల సతీష్, గంగరాజు పాల్గొన్నారు.

మణుగూరు టౌన్, అక్టోబర్ 28: వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు ఎంపీపీ కారం విజయకుమారి విజ్ఞప్తి చేశారు. మండలం, పట్టణంలోని లంకమల్లారం, గుట్టమల్లారం, కట్టుమల్లారం, ముత్యాలమ్మ నగర్, కూనవరం, తోగ్గూడెం, రామానుజవరం, పగిడేరు, సాంబాయిగూడెం గ్రామాల్లో పార్టీ బూత్ ఇన్‌చార్జిల ఆధ్వర్యంలో శ్రేణులు విస్తృత ప్రచారం నిర్వహించారు. ఎంపీపీ విజయకుమారి మాట్లాడతూ.. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా బీఆర్ఎస్ ప్రభుత్వ పాలన సాగిందన్నారు. నియోజకవర్గవ్యాప్తంగా అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి రేగా కాంతారావు కృషి చేశారని అన్నారు. నాయకులు బొలిశెట్టి నవీన్, వట్టం రాంబాబు, బానోత్ రమేష్, వేమూరి లక్ష్మయ్య, గుర్రం ముణెమ్మ, గడ్డం నాగమణి, గుర్రం లావణ్య, తాతా రమణ, రామకోటి, అశోక్, రవి, సృజన్, రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సారపాక, అక్టోబర్ 28: నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రేగా కాంతారావుకు తమ పూర్తి మద్దతు ఉంటుందని సారపాకలోని గణేష్ కాలనీ ఖాసీం సార్ వీధి ప్రజలు శనివారం ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. దానిని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గోపిరెడ్డి రమణారెడ్డికి ఇచ్చారు. నాయకులు సాబీర్, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.



సారపాక: కోయగూడెం, తాళ్లగొమ్మూరులో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



సారపాక, అక్టోబర్ 28: మండలంలోని సారపాక, కోయగూడెం, తాళ్లగొమ్మూరు గ్రామాల్లో, 204-205 పోలింగ్ బూత్‌ల పరిధిలో బీఆర్ఎస్ నాయకులు శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మేనిఫెస్టోలోని అంశాలతో కూడిన కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రచార పోస్టర్లు అంటించారు. గోపిరెడ్డి రమణారెడ్డి, బిక్కసాని శ్రీనివాసరావు, జలగం జగదీష్, కొనకంచి శ్రీను, బెజ్జంకి కనకాచారి, తిరుపతి ఏసోబు, చుక్కపల్లి బాలాజీ, బిట్రా సాయిబాబా, గుల్‌మహ్మద్, ఖాదర్, బాలి శ్రీహరి, తుపాకుల రవికుమార్, చల్లకోటి పూర్ణ, సోము లక్ష్మీచైతన్య రెడ్డి, లక్ష్మణ్, కోటమర్తి వెంకటేశ్వర్లు, బానోతు శ్రీను పాల్గొన్నారు.

సారపాక, అక్టోబర్ 28: రేగా కాంతారావు గెలుపునకు నిర్వహించాల్సిన ప్రచారంపై సోషల్ మీడియా విభాగం సమావేశాన్ని జిల్లా అధ్యక్షుడు కర్నె మురళి శనివారం సారపాకలో నిర్వహించారు. ప్రచారం చేయాల్సిన అంశాలపై చర్చించారు. నాయకులు గోపిరెడ్డి రమణారెడ్డి, బాలి శ్రీహరి, సోహెల్ పాషా, బానోత్ శ్రీను, సాయిబాబా, గంగపురి చంద్రశేఖర్, మహేష్, వెంకటేష్, రంజిత్ పాల్గొన్నారు.

అశ్వాపురం, అక్టోబర్ 28: బీఆర్ఎస్ గెలుపులో సోషల్ మీడియా విభాగం సభ్యులు ప్రముఖ పాత్ర పోషించాలని జిల్లా అధ్యక్షుడు కర్నె మురళి అన్నారు. విభాగం మండల సమావేశంలో శనివారం ఆయన మాట్లాడుతూ.. రేగా చేసిన అభివృద్ధిని, పార్టీ మేనిఫెస్టోను ప్రజల వద్దకు తీసుకెళ్లాలన్నారు. నాయకులు మల్లెబోయిన ప్రశాంత్ యాదవ్, పేర్ల సందీప్, కాల్వ విజయ్ రాజు, మట్టపల్లి సాగర్, మంగళగిరి రామకృష్ణ, గజ్జి లోహిత్, వల్లెపోగు రాము, మోదుగు వంశీ, అవినాష్, గౌతమ్, శశి, జూపల్లి కిరణ్, శేఖర్, మహేష్, వెంకటేష్, సందీప్, పవన్, శివ, రాంప్రసాద్, అజయ్ పాల్గొన్నారు.

పినపాక, అక్టోబర్ 28: రేగా కాంతారావును గెలిపించాలని కోరుతూ మండలంలోని అమరవరం, క్రిష్టాపురం గ్రామాల్లో శనివారం బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గానికి రేగా కాంతారావు చేసిన అభివృద్ధిని, సేవలను వివరించారు. మొగిలిపల్లి నర్సింహారావు, కాయం శేఖర్, వర్మ, రాయల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



మణుగూరు టౌన్: ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



పినపాక: అమరవరంలో బీఆర్ఎస్ నాయకుల ప్రచారం